Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# కాంగ్రెస్ తీరుపై విరుచుకు పడ్డ కేసీఆర్

## తెలంగాణ మళ్లీ నాశనం కావొద్దనే బాధ



**యదార్థవాది, అదిలాబాద్, 16 నవంబరు :** మంది మాట పట్టుకొని మార్మానం పోతే.. మళ్లచ్చే వరకు ఇల్లు గాలిపోయిందని పెద్దలు చెప్పారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే పరిస్థితి అట్లనే ఉంటదని సీఎం అన్నారు. ఆదిలాబాద్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలు సీఎం కేసీఆర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. 'మూడు సంవత్సరాలు కష్టపడి ధరణిని తీసుకువచ్చాం. బాధ్యత లేకుండా దాన్ని తీసివేస్తమంటున్నరు. మళ్లీ ఒగలభూమి ఒకరు గుంజుకోవాలి.. తాకులాటలు పెట్టెలా.. జుట్లు ముడేయాలి. మళ్లీ కోర్టులు, వకీళ్లు, ఆఫీసుల చుట్టూ తిరగాలే. మళ్లీ వీఆర్వోలు వస్తరు. అన్నా నీకు ఎన్ని ఎకరాలు ఉన్నయ్. రైతుబంధు ఎంత వస్తది ? సంవత్సరానికి లక్ష వస్తదంటే నాకు రూ.40వేలు ఇవ్వాలంటాడు. ఇవాళ ఆ ఆఫీసుకు వెళ్లకుండా ధరణితో మీ అకౌంట్లో డబ్బులు వచ్చిపడుతున్నయ్. ఈ దుర్మార్గులు వచ్చి ధరణిని తీసివేస్తే మళ్లీ మొదటికిపోది. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్లయితది. మంది మాట పట్టుకొని మార్మానం పోతే.. మళ్లచ్చే వరకు ఇల్లు గాలిపోయిందని పెద్దలు చెప్పారు' అన్నారు.

### మూడు గంటల కరెంటు సరిపోతదా..?

పీసీసీ అధ్యక్షుడు ఇంకోటి చెబుతున్నడు. మూడు గంటల కరెంటు సరిపోతుందట. మరి మూడుగంటల కరెంటు సరిపోతదా? 24 గంటల

మిగతా 4లో

## అధికారంలోకి వస్తే

# 2 లక్షల ఉద్యోగాలు



**యదార్థవాది, హైదరాబాద్, 16 నవంబరు :** తెలంగాణలో పేదలు బతికే పరిస్థితే లేదని, సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అగమాగం చేశారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండి పడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం జవహర్‌నగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు మేడ్చల్ కు తెస్తామన్న ఐటీ పార్కు ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. జవహర్ నగర్ ప్రజలకు సీఎం కేసీఆర్ ఇచ్చింది డంపింగ్ యార్డేనని ఎద్దేవా చేశారు. డంపింగ్ యార్డు విషయంలో కోర్టుకు వెళ్లి ఆదేశాలు తీసుకొచ్చినా తరలించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలను ఆదుకుంటామని, ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. 'మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెలా రూ.2,500 అందిస్తాం. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తాం.' అని వెల్లడించారు. సీఎం కేసీఆర్, మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ జిల్లాలో తోడు దొంగల్లా భూకబ్జాలకు పాల్పడుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గంలో మల్లారెడ్డి పేదోళ్ల గుడిసెలు కూల్చి, వారికి నీడ లేకుండా చేశారని మండిపడ్డారు. చెరువుల పక్కన భూములు కొని వాటిని మింగిన ఘనుడు మల్లారెడ్డి అని, అధికారులు అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోరని నిలదీశారు. టికెట్లు

మిగతా 3లో

# తెలంగాణ మరో శ్రీలంకే

- కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ గెలిస్తే అంతే
- ఆర్టీసీ ఆస్తుల్ని మింగేందుకు సీఎం కుట్ర
- ఓట్ల కోసం మసీదులకెళ్లే నేతలు అల్లాను
- మొక్కరు.. రాముణ్నే మొక్కుతారు
- కాంగ్రెస్ పార్టీ ముస్లిం మత పెద్దలను,
- కేసీఆర్ మజ్లిస్‌ను నమ్ముకున్నారు: బండి



**యదార్థవాది, కరీంనగర్, 16 నవంబరు :** కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ పొరపాటున గెలిస్తే రాష్ట్రం మరో శ్రీలంక కావడం ఖాయమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ అధికారంలో ఉంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని, ఈ విషయం ఇప్పటికే రుజువైందని చెప్పారు. గురువారం కరీంనగర్ జిల్లా మొగ్దుంపూర్‌లో, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుల్లో బీజేపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితే ఆర్టీసీ ఆస్తులు మిగలవని, 99 ఏళ్ల లీజు పేరుతో కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ పాలన అంతం చేయడానికి బీజేపీని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే నమాజ్ మైకులు బంద్ అవుతాయని మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్న

మిగతా 4లో

# తీవ్ర వాయుగుండంగా అల్పపీడనం

- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం
- విశాఖ, పారాదీప్‌కు మధ్యన కేంద్రీకృతం
- మోంగ్లా వద్ద తీరం దాటనున్న వాయుగుండం



**యదార్థవాది, హైదరాబాద్, 16 నవంబరు :** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారినట్టు భార త వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. 6 గంటల నుంచి ఉత్తర ఈశాన్య దిశగా గంటకు 18 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ వాయుగుం డం.. ప్రస్తుతం ఏపీలోని విశాఖపట్నానికి ఆగ్నేయంగా 380 కి.మీ, ఒడిశాలోని పారాదీప్‌కు 380 కి.మీ, పశ్చిమబెంగాల్‌లోని దిఘాకు నైరుతిగా 530 కి.మీ,

మిగతా 2లో

# చిదంబరంపై హరీష్ సెటైర్లు



**యదార్థవాది, హైదరాబాద్, 16 నవంబరు :** కాంగ్రెస్ నేత చిదంబరం తీరు చూస్తుంటే హంతకుడే సంతాపం తెలిపినట్టుగా ఉందని మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రకటన చేసిన చిదంబరం.. దాన్ని వెనక్కి తీసుకున్న ఫలితంగా కదా ఉద్యమంలో యువకులు బలిదానం చేసిందని గుర్తు చేశారు. చిదంబరం తెలంగాణపై చేసిన వ్యాఖ్యలపై హరీశ్ రావు ఎక్స్‌లో కౌంటర్ ఇచ్చారు. అప్పట్లో మద్రాసు రాష్ట్రం ఉండేదని, తెలంగాణ రాష్ట్రం లేకుండే అని చిదంబరం మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ అనేది ఓ రాష్ట్రంగా ఉండేదనే విషయాన్ని ఆయన మరిచిపోతున్నారని విమర్శించారు. తెలంగాణ అప్పులు, ఆదాయంపై చిదంబరం దుష్ప్రచారం చేస్తున్నారని.. తెలంగాణ

మిగతా 2లో

# ఫైనల్లో టీమిండియా - ప్రత్యర్థి ఆస్ట్రేలియా




**కోల్‌కతా, 16 నవంబరు :** వన్డే ప్రపంచకప్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో సెమీఫైనల్లో ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీంతో ఈనెల 19న అహ్మదాబాద్ వేదికగా జరగనున్న ఫైనల్లో టీమిండియాతో ఆస్ట్రేలియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా 49.4 ఓవర్లలో 212 పరుగులకు ఆలౌటైంది. డేవిడ్ మిల్లర్ ఒంటరి పోరాటం చేశాడు. 116 బాల్స్‌లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 101 పరుగులు చేశాడు. దీంతో వన్డే ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌లలో సెంచరీ చేసిన తొలి దక్షిణాఫ్రికా బ్యాటర్‌గా నిలిచాడు. 213 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఓపెనర్లు డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. 6 ఓవర్లలో 60 పరుగులు చేశారు. దీంతో ఆస్ట్రేలియా విజయం ఖరారైంది. అయితే స్వల్ప వ్యవధిలో ఆస్ట్రేలియా

మిగతా 4లో

# బీఆర్ఎస్ వాళ్లు చేపల్లాంటి వాళ్లు

- కాంగ్రెస్, బీజేపీ వాళ్లు కప్పల వంటి వాళ్లు
- కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ కవిత



**యదార్థవాది, కోరుట్ల, 16 నవంబరు :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగల చేతుల్లోకి పోనివ్వవద్దని, తెలంగాణను తెర్లు చేసుకోవద్దని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే ప్రజల బతుకులు బాగుంటాయని చెప్పారు. బీఆర్ఎస్ ను గెలిపిస్తే ప్రజలు గెలుస్తారని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను గెలిస్తే కేవలం ఆ పార్టీలు మాత్రమే గెలుస్తాయని, కాబట్టి

మిగతా 5లో

# చంద్రబాబు బెయిల్.. తీర్పు రిజర్వ్




**యదార్థవాది, అమరావతి, 16 నవంబరు :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటీషన్ పై వాదనలు ముగిశాయి. ఇరు వైపుల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్

మిగతా 7లో

## అమరావతి రాజధాని అంశానికి

# బీజేపీ కట్టుబడి వుంది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**యదార్థవాది, గుంటూరు, 16 నవంబరు :** రాజకీయంగా జిల్లాలో కార్యకర్తలు తో కలసి ముందుకు వెళ్తున్నాం. నరేంద్ర మోదీ అవినీతి రహిత పాలన అందించారు ప్రజలకు సంక్షేమం కోసం బీజేపీ పెద్దపీట వేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. అన్ని వర్గాల్లో ఉన్నవారికి సంక్షేమం అందిస్తున్నాం. పేదలు ఎదుర్కొంటున్నా ఇబ్బందులు గురించి గరీబ్ కల్యాణ్ పథకాన్ని పొడిగిస్తున్నాం. పేదలకు అవావసయో

మిగతా 6లో



యదార్ధవాది, హైదరాబాద్, 16 నవంబరు : పాలకుర్తి సభలో ప్రజలను తన్నిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని మంత్రి ఎర్రబెల్లి సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం రామచంద్ర పురం,పెద్దతండా, చిప్పరాళ్ల బండ తండ, గ్రామాలలో ప్రచారంలో ఎర్రబెల్లి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి ఃఖీా పార్టీని ఆశీర్వదించాలని అన్నారు. తనను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పరిపాలిత ప్రాంతాలలో ఇవ్వని కరెంటు తెలంగాణ బ్రోకర్ మాటలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. పాలకుర్తి సభలో ప్రజలను తన్నిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రోకర్ మాటలు చెప్తున్నా కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలని వినొద్దు అని సూచించారు. సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. పాలకుర్తి లో ఎగిరిది బీఆర్ఎస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. రైతుల గోస తీర్చిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని తెలిపారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో కనీసం కరెంట్ కూడా లేదని తెలిపారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన మహాత్ముడు సీఎం కేసీఆర్ అన్నారుసమైక్య పాలనలో వెనుకబడిన గిరిజన సంస్థల్లో సంస్కరణలు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం సిరిసన్న గూడెం, కంబాలకుంట తండాలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ రాకముందు తండా పరిస్థితి ఎలా ఉందో, ఇప్పుడు ఎలా ఉందో గుర్తు చేసుకోవాలన్నారు. తాగునీటి కోసం కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లే తండా మహిళలు ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా తమ ఇళ్లకు నీటిని తెచ్చుకుంటున్నారు. విష జ్వరాలతో బాధపడుతున్న తాండా ప్రజలను గత ప్రభుత్వాలు ఏనాడూ పట్టించుకోలేదన్నారు. దశాబ్దాలుగా తమ రాష్ట్రం కోసం పోరాడినా కాంగ్రెస్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ హామీ మేరకు తాండాలను పంచాయతీలుగా మార్చి లంబాడీలకు విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే గిరిజనులతో పాటు రేషన్ కార్డులు ఉన్న వారికి రూ.400లకే సన్న బియ్యం, సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చారు. సీఎంగా కేసీఆర్‌కు మరోసారి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం వరంగల్ జిల్లా మాజీ ఎంపీపీ కంజర ఐలయ్య రాయపర్తితోపాటు మరికొందరు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

యదార్ధవాది, సత్తుపల్లి - 16, నవంబర్ : సత్తుపల్లి మున్సి పాలిటిలో చాలా టెక్నీక గా ఆర్ధిక దోపిడీ చేసి భ్రష్టుపట్టించారని కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ ఆరోపించారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఆయన చెప్పారు. గురువారం ఆయన తోపాటు మిత్రపక్షాల నాయకులు మున్సిపల్ వార్డ్ లలో విస్తృతంగా తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి గెలుపు కోసం ప్రచారం చేసారు. 4,17 వార్డులలో సురేష్ సైకిల్ షాప్ రోడ్, మసీద్ రోడ్ లలో ఇంటి, ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కార్డ్ లను వివరిస్తూ ప్రజలను చైతన్యం చేసారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీని, ఎమ్మెల్యే ల అక్రమలు, అవినీతి వ్యవహారాలను ఓటర్లకు వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిపిఐ పార్టీ, తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి ని డాక్టర్ రాగమయికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఒకసారి ఎమ్మెల్యే గా తన భార్య రాగమయి కి అవకాశం ఇవ్వాలని అప్పుడు ఇంకా సేవ చేసి అందరి ఋణం తీర్చుకుంటామన్నారు. మస్జిద్ బజారులో బురఖాలు ధరించిన మహిళలు సైతం నాయకులకు స్వాగతం పలికారు. కొంత దూరం మిత్రపక్ష



నాయకులతో నడిచి మహిళలు కూడా ప్రచారం చేసారు. ఈ దఫా మా డాక్టర్ రాగమయి ని తప్పకుండ గెలిపించు కుంటామని ముస్లిం మహిళలు కొందరు బహిరంగంగానే చెప్పడం గమనార్హం. సత్తుపల్లి పట్టణం లో కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజారితో గెలిపించుకుంటామని మహిళలు చెప్పరు.

ముస్లిం మైనారిటీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన దగా కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పనున్నట్లు ముస్లిం మహిళలు నాయకుల ముందు చెప్పారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుళ్ల నరసింహ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కౌన్సిలర్ దూదిపాళ్ళ రాంబాబు, కౌన్సిలర్ నాగుల్ మీరా, పద్మజ్యోతి, మౌలాలి, నాయకులు గాదె చెన్నారావు, మాజీ కౌన్సిలర్ నిహోనా బేగం, కమల్ పాషా, నాయకులు మొరిశెట్టి సాంబశివరావు, గంగిశెట్టి ప్రసాద్, వేముల శ్రీను, కరుణాకర్, సీనియర్ నాయకులు పింగిలి సామెలు తదితరులు పాల్గొన్నారు.



యదార్థవాది, పినపాక- 16, నవంబర్ : బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే ప్రజల జీవితాలలో వెలుగులు నిండుతాయని ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. తమ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కేసీఆర్ బీమా నిరుపేద కుటుంబాలకు ఒక వరమన్నారు. దళితుల జీవితాలలో వెలుగులు రావాలన్నదే సీఎం కేసీఆర్ ఆకాంక్ష అన్నారు. గురువారం కరకగూడెం మండలం పరిధిలోని గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30 తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. మూడోసారి గెలిపిస్తే ప్రభుత్వ పరంగా నిరుపేద మహిళలందరికీ సౌభాగ్య లక్ష్మి పథకం కింద 3000 రూపాయలు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, పేదవారికి 5 లక్షల కేసీఆర్ బీమా, పెన్షన్ రూ.5000 దివ్యాంగులకు రూ.6000, ఆరోగ్య బీమా రూ.15 లక్షలకు పెంపు, రైతు బంధు 16 వేల రూపాయలు, గ్యాస్ సిలిండర్ రూ.400 లు అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, ఎంపీపీ రేగా కాలిక, సీనియర్ నాయకులు అక్కిరెడ్డి సంజీవరెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికల్లో జంప్ జిలానీలా విచిత్రాలు...!

- నేతల వలసలూ అపహాస్యమే..!!
- అభ్యర్థులకు అంతుపట్టని జనం నాడి..




యదార్థవాది, సత్తుపల్లి - 16, నవంబర్ : ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా కొద్ది అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన కనిపిస్తుంది. ఎపుడు ఎవరు తమ పార్టీలనుంచి ప్రత్యర్థి శిబిరంలో జంప్ అవుతారో తెలియని గందరగోళం నెలకొంది. గతంలో కింది స్థాయి కార్యర్తలు ఏదో ప్రలోభాలకు లోనై ఒకరిద్దరు పార్టీలు మారేవారు. కానీ ఈ సారి ఆశ్చర్యంగా రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నేతలు ఎలాంటి ఫీలింగ్ లేకుండా తమ మాతృ పార్టీలను సునాయాసంగా జంప్ చేయడం ఘోరకలిని తలపిస్తుంది. దశబ్దాల తరబడి ఒక పార్టీలో వుండి అనేక పదవులు అనుభవించి కూడా కేవలం టిక్కెట్ రాలేదని పార్టీ పై కసితో కొందరు, ప్రత్యర్థి పార్టీ నుంచి భారీ “ధన ఆఫర్ ‘ ఆశించి కొందరు జంప్ చేయడం జరుగుతుంది. ఈ పరిణామంతో ప్రజల్లో సైతం ఆయా నాయకుల పట్ల అసహ్యం, వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. సత్తుపల్లి నుంచి టికెట్ ఆశించిన కాంగ్రెస్ లోని ముగ్గురు నేతలు ఇటీవలే సునాయాసంగా పార్టీ మారిన పరిణామం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి కర చర్చను రాజేసింది. వీరిపై రకరకాల విమర్శలుకూడా వస్తున్నాయి. దేన్నీ పట్టించుకునే పరిస్థితి వారిలో కనిపించడం లేదు. కానీ ఈ దఫా ఎన్నికలు ఎన్నడూ లేని విధంగా ఖరీదైనవి గా మారాయి. ముఖ్యంగా అధికార పార్టీ నుంచి ఎక్కువ ధన బలం కనిపిస్తున్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోను అదే టాక్ వుంది. ఎన్నికలు సమిపిస్తున్న కొద్ది గ్రామాల్లో, పట్టణాల్లో ఇంకా నేతల వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. సానుభూతి పరుల్లోను కొందరు డబ్బు కు లొంగి పార్టీలు మారుతున్నట్లు ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియని గందరగోళం పరిస్థితి గ్రామాల్లో బాగా నెలకొంది. బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ఈ విధంగా జరగడంతో అభ్యర్థులకు ఆందోళన కలిగిస్తుంది. అయితే ఓటర్లు మారెందుకు సుముఖంగా లేనట్లు తెలుస్తుంది. ఈ దఫా ఏదో ప్రజల్లో అండర్ కరెంట్ నిశ్శబ్ద విప్లవం కనిపిస్తుంది. బయిటికి కనిపిస్తున్నదాంతా నిజం కాదని ఎక్కడో తేడా కొడుతున్నట్లు అభ్యర్థుల్లోను అనుమానాలు కలుగుతున్నాయి. ప్రధాన రెండు పార్టీలలో పార్టీలు ఫిరాయించే వారిలో వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, ఎక్కువగా ఉన్నారు. విశేషమేమిటంటే వీరి వెనకాల వారి అభిమానులు ఎవరూ అంతగా వెళ్లకపోవడం గమనార్హం. పార్టీ మారేందుకు భరసారాలు, ధనాశ జోరుగా సాగుతున్నాయనే విమర్శలు బహిర్గతం అవుతున్నాయి. అయినప్పటికీ ఎవరికి అంతగా సిగ్గు అనిపించడంలేదు. కారణం తమ ప్రాంతాల్లో పెద్ద పెద్ద “గజేనుగులే’ గోడదూకితే లేని సిగ్గు తమకెందుకని సంజాయించు కుంటున్నారు వెత్తుతున్నాయి. ఫిరాయించిన తమ నాయకులు చెప్పిన పార్టీలకే ఓటు ఎందుకు వేయాలి... తమ ఓటు తమ ఇష్టం అని ముఖం మీదే చెప్పేస్తూన్నారు. ఈ ఎన్నికలు బరితెగిచిన నిస్సుగ్గగా వక్రభాష్యం చెప్తున్నట్లు వుంది. నాయకులు, కార్యకర్తల మధ్య వుండాల్సిన ఆత్మీయత, బంధాలు సదలి దరిద్రపు కొత్త దురాచారాలకు ఈ ఎన్నికలు తెరలేపుతున్నట్లు అనిపిస్తుంది. కొంత ఆత్మభిమానం ఉన్న ఓటర్లు మాత్రం ఈ పరిస్థితులను చూసి సమాజాన్ని పాలకులే భాష్టుపట్టిస్తున్నారని విమర్శిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బి ఆర్ ఎస్ నుంచి పార్టీ మారే వారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పటం... కాంగ్రెస్ నుంచి మారేవారు బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేయడం చూస్తుంటే సిద్ధాంతాలకంటే అధికార ప్రయోజనాలకే చాలామంది నాయకులు, కర్తకర్తలు ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టమౌతుంది. రాను రాను అందరిలో ఆర్థిక ప్రయోజనాలే పరమావధిగా మారుతున్నాయి.

# తీవ్ర వాయుగుండంగా అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి భాగం)

బంగ్లాదేశ్‌లో ఖెపుపరాకు 630 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్టు ఐఎండీ వివరించింది. ఇది క్రమంగా ఆగ్నేయ దిశలో పయనించి నవంబర్ 18న ఉదయం మోంగ్లా-ఖెపుపరా మధ్య తీరం దాటుందని అంచనా వేసింది. వాయుగుండం తీరం దాటే సమయంలో గంటకు 55 నుంచి 65 కి.మీ వేగంతో వీస్తాయని, రెండురోజులపాటు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించింది. వాయుగుం డం ప్రభావంతో బెంగాల్, ఒడిశా, ఏపీ తీర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. మోస్తరు నుంచి సాధారణ వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలకు అవకాశం ఉన్నట్టు హెచ్చరించింది. నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, దక్షిణ అసోం, మేఘాలయలోనూ శుక్ర, శనివారాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. ఈశాన్య రుతుపవనాలు, వాయుగుండం ప్రభావంతో తమిళనాడువ్యాప్తంగా బుధవారం పలుచోట్ల భారీ వర్షాలు కురిశాయి.

# జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది చేశాం

బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్

యదార్ధవాది, జగిత్యాల, 16 నవంబర్ : జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అన్ని పట్టణాల కంటె ఎక్కువగా అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ ఆన్నారు.గురువారం జగిత్యాల దరూర్ క్యాంపులోని కోదండ రామాలయం వద్ద వాకింగ్ చేస్తున్న జగిత్యాల దరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ వాకర్స్‌ను బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణలు కలిసి జగిత్యాల పట్టణంలో చేసిన అభివృద్ధి, అందించిన కార్యక్రమాలను వాకర్స్‌కు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ వాసులు శారీరకంగా పటిష్టంగా ఉండేందుకు పట్టణంలో పలు ప్రాంతాల్లో ఓపెన్ జిమ్ములు ఏర్పాటు చేశామని, పార్కులను అభివృద్ధి చేశామని, జగిత్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అన్ని పట్టణాల కంటె ఎక్కువగా అభివృద్ధి చేశామన్నారు. జగిత్యాల పట్టణంలో సరైన విధంగా క్రీడా ప్రాంగణాలు లేవని, కేవలం ఒకే ఒక్క స్టేడియం ఉండేదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో పలు ప్రాంతాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కేంద్రంలోని యావర్ రోడ్డును 993మీ. మేర విస్థరించి కొత్తగా రోడ్డు వేయించామని, అదేవిధంగా రూ. 1.76 కోట్లతో విస్థరించిన రోడ్డుపై అండర్ గ్రౌండ్ డ్రైనేజీని సైతం నిర్మించామని, త్వరలో జగిత్యాల పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ వ్యవస్థను రూపొందిస్తామన్నారు.ఆనంతరం ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనబడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులన్నీ బాధ్యతగా చేపట్టామన్నారు. జగిత్యాల జిల్లాగా చేయడమే కాకుండా జిల్లా కేంద్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు.

# పాల్వంచ ఏజెన్సీలో సిపిఐ అభ్యర్థి కూనంనేని విశేష స్పందన

- ఘన స్వాగతం పలికిన ఏజెన్సీ మహిళలు, యువకులు
- కేసీఆర్ దండును తెలంగాణ నుంచి తరిమేద్దాం : కూనంనేని

యదార్థవాది, కొత్తగూడెం బ్యూరో - 16, నవంబర్ : అఖిల పక్షాల పొత్తుల్లో భాగంగా కొత్తగూడెం అసెంబ్లీ సీటు సిపిఐ పార్టీకి దక్కింది. అందుకే ప్రచార కార్యక్రమాలు సిపిఐ అభ్యర్థి, అపార్టీ రాష్ట్ర కార్యదర్శి కూడా అయినా కూనంనేని సాంబశివరావు కొంత లేటుగా ప్రారంభించినప్పటికి ప్రజల్లో విశేష స్పందన లభిస్తుంది. గతంలో ఆయన కొత్తగూడెం ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఏజెన్సీలో చేసిన అభివృద్ధి పనులు ఇపుడు ప్రచారంలో ఫలితాలు ఇస్తున్నాయి. గ్రామీణ సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కు ప్రజల్లో ఆయనకు లభిస్తున్న ఆదరణ కు మిత్ర పక్షాల నాయకులకు సైతం సిపిఐ గెలుపు భరోసా కనిపిస్తుంది. ముఖ్యంగా మహిళల్లో, యువకుల్లో కూనంనేని కి ఊహించని మద్దత్తు లభించడం గమ నార్హం. ఒకవైపు ప్రధాన పార్టీల ప్రత్యర్థి అభ్యర్థులు వనమా వెంకటే శ్వరరావు, జలగం వెంకటరావు హంగు ఆర్భాటాలు, ధన బలంతో ప్రజలను ఆకట్టు కునే ప్రయత్నం చేస్తున్నారని పరిణామాలు అద్దం పడుతున్నాయి. దీనికి భిన్నంగా కూనంనేని ప్రచారం చాలా హుందాగా, చాపకింద నీరులా సాగుతుంతుంది. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేక అండర్ కరెంట్ పనిచేస్తున్నట్లు సిపిఐ అభ్యర్థిగా కూనంనేని కి లభిస్తున్న ఆదరణ స్పష్టం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు గ్రామీణ ప్రాంతాల్లో సైతం అండర్ కరెంట్ లాగా ప్రభావం చూపుతున్నాయి. కాగా గురువారం పాల్వంచ మండలం లోని పక్కా ఏజెన్సీ గ్రామాల్లో ఆయన పర్యటించారు. మండల పరిధిలోని కొత్త గుంపు, బంజారా, మల్లారం, నరసింహసాగర్, కొత్తూరు, లక్ష్మీదేవిపలి, ఉలవనూర్, ఎస్సీ కాలనీ తదితర గ్రామాల్లో కూనంనేని తోపాటు సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిజెఎస్ శ్రేణులు శనివారం ప్రచారం నిర్వహించారు. అప్పటికే ఆయా గ్రామాల్లో



కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల పై అవగాహన వ్యక్తం చేయడంతో నాయుకులు ఆశ్చర్య పోయారు. గ్రామాల పొలిమేరల్లో మహిళలు, యూవకులు కూనంనేనికి తిలకం దిద్ది, పూల హారాలు వేసి ఘన స్వాగతం పలికారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న హ యాంలో ఏజెన్సీలో చేసిని అభివృద్ధి కార్యక్రమాలనుప్రజలే గుర్తుచేయడం గమనార్హం. ఇంటింటికి తిరిగి మిత్ర పక్ష నాయకులు కంకి కొడవలి గుర్తు పై ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. ఈ సంద ర్భంగా కూడళ్లలో జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడారు.

**బిఆర్ఎస్ దోపిడీ దండును తరిమెద్దాం: కూనంనేని**

కేసీఆర్ తోపాటు ఆ పార్టీ దోపిడీ గులాబీ దండును రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తరిమెద్దామని కూనంనేని పిలుపు నిచ్చారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతూ కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ళ పాలనా సాగించాడన్నారు. కేసీఆర్ మాయ మాటలను ప్రజలు ఇక నమ్మే పరిస్థితిలో లేరన్నారు. అంతా మంచే చేశాను... బాగా అభివృద్ధి చేసానని గొప్పలు దంచిన ‘ కేసీఆర్ కు వందల కోట్లు ఖర్చు పెట్టి కాళ్లకు బలపం కట్టుకొని భీకారి లా తిరుగుతూ ఎన్నికల సభలు అంతగా పెట్టాల్సిన అవసరం ఉందా అని కూనంనేని ప్రశ్నించారు. కొత్తగూడెం అభివృద్ధి నిధులు ఎమ్మెల్యే కమీషన్లకు, గులాబీ నేతల దోపిడీకి ఉయోగ పడ్డాయాన్నారు. ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నియోజకవర్గంలో ఇన్నేళ్లలో ఎంత మందికి ఇచ్చారో చెప్పగలరా అని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో గతంలో జరిగిన ప్రజాపయోగ అభివృద్ధి మినహా 9 ఏళ్ళల్లో చెప్పుకోదగిన అభివృద్ధి లేదన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాయల ఫకీర్ లాగా ఎమ్మెల్యే కోసం, ప్రజలను మభ్య పెట్టడం కోసం వందలాది కోట్లు కేసీఆర్ గుమ్మరించాడని విమర్శించారు. ఓట్లకోసం మోసపూరిత బంధు పథకాలు ప్రకటించి ప్రజలనుంచి దరఖాస్తులు తీసుకుని మంజూరు చేయకుండా మోసం చేసాడని ఇపుడు ఆ మాయలాడి పథకాలే బిఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కు ఉరితాళ్ళు కాబోతున్నాయని హెచ్చరించారు. మిగులు బడ్జెట్ తెలంగాణను 5 లక్షల కోట్ల పై బడి అప్పుల పాలు చేసి ఆ నిధుల్లో కేసీఆర్ కుటుంబం, తాబేదార్లు వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలను, అర్హులను గులాబీ నేతలు మానసిక హింసకు గురి చేశారని, తమ ఇండ్ల చుట్టూ తిప్పుకొని మోసం చేశారని విమర్శించారు. దళిత, బిసి బంధు పథకాలు మంజూరు చేయక ముందే కమిషన్ల కింద లక్షలు సామాన్యుల దగ్గర దోచుకున్న ఆధారాలు దిరికినా చర్యలు తీసుకోలేదన్నారు. కేసీఆర్ నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు లంచాలకు, దోపిడీకి కొత్త చరిత్ర సృష్టించరని విమర్శించారు. రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చగలిగ సత్తావున్న కాంగ్రెసును అధికారంలోకి తేవాల్సి ఉందన్నారు. కొత్తగూడెంను అభివృద్ధి చేసుకునేందుకు కంకికొడవలి గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు,మాజీ జెడ్పీ టిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, జానకి రెడ్డి, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరరావు, బుడగం నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాస్, వేములపల్లి శ్రీను, వెంకన్న, పొలానూర్ సర్పంచ్ వాసం రుద్ర, ఉపసర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిదంబరంపై హరీష్ సెటైర్లు

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఆర్థిక క్రమశిక్షణ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల కన్నా ఎంతో బాగుందని గ్రహిస్తే మంచిదని హరీశ్ రావు హితవు పలికారు.” పొట్టి శ్రీరాములు గారి ప్రాణత్యాగం గురించి చిదంబరం మాట్లాడటం దొంగే దొంగ అన్నట్టుగా ఉంది. పొట్టి శ్రీరాములు ఆంధ్రా రాష్ట్రం గురించి ఉద్యమించినపుడు కేంద్రంలో అధికారం లో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? అప్పటి నెహ్రు గారి ప్రభుత్వం తాత్సారం చేయడం వల్లే కదా పొట్టి శ్రీరాములు చనిపోయింది? చరిత్ర తెలియనిది కేసీఆర్ గారికి కాదు.. చిదంబరమే చరిత్ర తెలియకుండా వక్ర భాష్యాలు చెబుతున్నారు “తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఆర్బీఐ నివేదికలు ఏం చెబుతున్నాయో చిదంబరం తెలుసుకుంటే మంచిది. చిదంబరం ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటే నమ్మేందుకు తెలంగాణ ప్రజలు అమాయకులు కారు. కాంగ్రెస్ కు ఒక్క ఛాన్స్ కాదు పదకొండు సార్లు అవకాశమిచ్చారు. చిదంబరానికి దమ్ముంటే తన సొంత రాష్ట్రం తమిళనాడులో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చే ప్రయత్నం చేయాలి. తెలంగాణ సాధించింది కేసీఆర్ గారు, సాధించిన తెలంగాణను అభివృద్ధి చేసి దేశానికే రోల్ మెడల్ గా నిలిపింది కేసీఆర్. ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసినా, ఎంతమంది వచ్చి దుష్ప్రచారం చేసినా.. యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ గారి వైపే ఉన్నరు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని దీవించబోతున్నరు” అని హరీశ్ రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గ్యాస్ సిలిండర్ ధర హైదరాబాద్ లోనే ఎక్కువగా ఉందని మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చిన ఆయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో అర్బన్ నిరుద్యోగం దేశంలో కన్నా ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 80 వేల ఉద్యోగాలను భర్తీ చేయలేదన్నారు. దీంతో నిరుద్యోగం ఎక్కువగా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ ఉందని స్పష్టం చేశారు. ఇది దేశ సగటు కన్నా ఎక్కువగా ఉందని చిదంబరం తెలిపారు.

# వేర్ ఈజ్ శ్రీ లీల.. మరీ ఇంత అన్యాయమా..?



అయితే సినిమా ప్రమోషన్స్ కు హీరోయిన్ శ్రీ లీల దూరంగా ఉంటుంది. రీసెంట్ గా ఆదికేశవ్ ఇంటర్వ్యూ కోసం అంతా సెట్ చేయగా శ్రీ లీల మిస్ అయ్యిందని టాక్. టాలీవుడ్ లో ప్రస్తుతం బిజీ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తున్న శ్రీలీల అక్టోబర్ నుంచి జనవరి వరకు నెలకో సినిమా రిలీజ్ పెట్టుకుంది. అమ్మడికి టైం అలా కలిసి వచ్చేస్తుంది అనుకోవచ్చు. దసరాకి భగవంత్ కేసరి అని వచ్చి సూపర్ హిట్ అందుకున్న శ్రీ లీల ఈ మంత్ ఎండ్ అంటే నవంబర్ 24న ఆదికేశవ్ సినిమాతో వస్తుంది. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా శ్రీకాంత్ ఎన్ రెడ్డి డైరెక్ట్ చేసిన ఈ సినిమా రిలీజ్ హంగామా మొదలైంది. అయితే సినిమా ప్రమోషన్స్ కు హీరోయిన్ శ్రీ లీల దూరంగా ఉంటుంది. రీసెంట్ గా ఆదికేశవ్ ఇంటర్వ్యూ కోసం అంతా సెట్ చేయగా శ్రీ లీల మిస్ అయ్యిందని టాక్. ఓ పక్క బిజీ షెడ్యూల్ తో ఉండటం మరోపక్క సినిమా ప్రమోషన్స్ కమిట్ అవ్వడం వీటి మధ్య శ్రీ లీల టైమింగ్స్ సెట్ అవ్వట్లేదని తెలుస్తుంది. అయితే అక్టోబర్ లో రిలీజైన భగవంత్ కేసరి సినిమాకు మాత్రం ఏ చిన్న ఇంటర్వ్యూ మిస్ అవకుండా చేసింది శ్రీ లీల. ఆదికేశవ్ టైం కి వచ్చే సరికి ఆమె ప్రమోషన్స్ లో పాల్గొనలేకపోతుంది. ఆదికేశవ్ ప్రమోషన్స్ చేయాలనే టైం లో మహేష్ గుంటూరు కారం షూటింగ్ కోసం డేట్స్ అడ్జెస్ట్ చేసినట్టు తెలుస్తుంది. ఆదికేశవ్ టీం కి శ్రీ లీల అన్యాయం చేస్తుందని కొందరు అంటున్నారు. అయితే అది శ్రీ లీల ఇంటెషనల్ గా చేస్తుంది కాదు షెడ్యూల్ టైం అడ్జెస్ట్ చేయలేకనే ఆమె ఆదికేశవ్ ప్రమోషన్స్ లో కనిపించట్లేదని అంటున్నారు. మరి రిలీజ్ టైం దగ్గర పడుతున్న టైం లో శ్రీ లీల ఏదైనా టైం కేటాయిస్తుందేమో చూడాలి. సినిమాలో నటించిన నటీనటులు ఎంతమంది ఉన్నా హీరో హీరోయిన్ ప్రమోట్ చేస్తేనే అది ఆడియన్స్ కి రీచ్ అవుతుంది. ప్రస్తుతం సూపర్ ఫాం లో ఉన్న హీరోయిన్ శ్రీ లీల ప్రమోషన్స్ చేస్తే యూత్ ఆడియన్స్ లో మంచి బజ్ ఏర్పడే ఛాన్స్ ఉంటుంది. మరి రిలీజ్ కు ముందైనా శ్రీ లీల ఆదికేశవ్ కి సపోర్ట్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. ఆదికేశవ్ తర్వాత సరిగ్గా 20 రోజుల్లోపే నితిన్ తో ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ అంటూ మరో సినిమాతో వస్తుంది శ్రీ లీల. ఇక సంక్రాంతికి గుంటూరు కారం తో అదరగొట్టేందుకు కూడా రెడీ అవుతుంది. ఏది ఏమైనా శ్రీ లీల ఫాం చూసి మిగతా హీరోయిన్స్ అంతా షాక్ అవుతున్నారనే చెప్పొచ్చు.

# 23 ఏళ్ల కెరీర్.. 29 సినిమాల ప్రస్థానం.. శిఖరం ఎత్తుకి ఎన్టీఆర్..!



2001 లో హీరోగా తన కెరీర్ మొదలు పెట్టిన తారక్ 23 ఏళ్ల సినీ ప్రస్థానంలో సృష్టించిన సంచలనాలు.. చేసిన పాత్రలు.. గెలిచిన హృదయాలు ఎన్నో ఉన్నాయి. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నట విశ్వరూపం గురించి తెలుగు ప్రేక్షకులకే కాదు వరల్డ్ సినీ లవర్స్ అందరికీ తెలుసు. బ్రహ్మర్షి విశ్వామిత్ర, బాల రామాయణం సినిమాలతో చైల్డ్ ఆర్టిస్ట్ గా తెరంగేట్రం చేసిన ఎన్టీఆర్ నిన్ను చూడాలని సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. నూనూగు మీసాల వయసులోనే బాక్సాఫీస్ ని షేక్ చేస్తూ ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టిన ఎన్టీఆర్ చాలా తక్కువ టైం లోనే కెరీర్ లో పీక్స్ ని చూశాడు. మధ్యలో కొన్నాళ్లు కెరీర్ లో సందిగ్ధ పరిస్థితి ఏర్పడినా టెంపర్ సినిమాతో తిరిగి ఫాంలోకి వచ్చి వరుస సక్సెస్ లను అందుకుంటున్నాడు.

2001 లో హీరోగా తన కెరీర్ మొదలు పెట్టిన తారక్ 23 ఏళ్ల సినీ ప్రస్థానంలో సృష్టించిన సంచలనాలు.. చేసిన పాత్రలు.. గెలిచిన హృదయాలు ఎన్నో ఉన్నాయి. తనదైన డైలాగ్ డిక్షన్, యాక్టింగ్, డ్యాన్స్ ఇలా దేనికదే ప్రత్యేకతగా చూపుతూ తన ఫ్యాన్స్ ని మాత్రమే కాదు సగటు సినీ ప్రేక్షకుడిని సైతం మెప్పిస్తూ నట విశ్వరూపం చూపిస్తున్నాడు ఎన్టీఆర్. నటుడిగా తనని తాను ఆవిష్కరించుకునే ప్రతి పాత్ర అతని కెరీర్ ని ఒక్కో మెట్టు ఏర్పరచేలా చేశాయి. ఎలాంటి పాత్ర ఇచ్చినా దానికి నూటికి నూరు పాళ్లు న్యాయం చేసే నటులు చాలా తక్కువ మంది నటుల్లో ఎన్టీఆర్ ఒకరు. ఇన్నాళ్లు తెలుగు సినిమాలు చేసి ఆ క్రేజ్ తోనే వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ని ఏర్పరచుకున్న తారక్ లాస్ట్ ఇయర్ వచ్చిన గ్లోబల్ వైడ్ గా క్రేజ్ ని సంపాదించుకున్నారు.

ఎంతో కమిట్మెంట్.. దానికి తగిన హార్డ్ వర్క్.. పట్టువదలని విశ్వాసం ఇవే తన అస్త్రాలుగా చేసుకుని తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ కొన్ని పేజీలు ఉండేలా తన ప్రయాణాన్ని తానే రాసుకుంటున్నాడు ఎన్టీఆర్. ఈ ప్రయాణంలో ఎన్నో కోట్ల ప్రేక్షక హృదయాలను గెలిచాడు. 23 ఏళ్ల కెరీర్ 29 సినిమాల ప్రస్థానంలో తన నటనతో ఎంతోమందిని తన అభిమానులుగా చేసుకున్న ఎన్టీఆర్ ఇదే ఫాంతో తన సినీ కెరీర్ కొనసాగించాలని ఎన్నో పాత్రలు వేసి ప్రేక్షకులను మరింత రంజింప చేయాలని ఆశిద్దాం. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర సినిమా చేస్తున్న తారక్ ఆ సినిమాను రెండు భాగాలుగా చేస్తున్నారు. ఈ సినిమాతో పాటుగా వార్ 2, ప్రశాంత్ నీల్ సినిమా కూడా లైన్ లో ఉన్నాయి.

# బుద్ధుడు సంచరించిన నేలపై ఎల్లీ



వాణిజ్య ప్రకటనలతో భారీ ఆదాయాన్ని ఆర్జిస్తూ ఎల్లీ నిరంతరం లింకప్ వార్తలతోనే హెడ్ లైన్స్ లోకి వచ్చింది. యువక్రికెటర్లతో లింకప్ వార్తలతో బాగా ఫేమస్ అయిన బ్యూటీ ఎల్లీ అవ్ రామ్. హార్థిక్ పాండ్యాతో ప్రేమాయణంలో మునిగి తేలిన ఈ బ్యూటీ చివరికి అతడు ఇచ్చిన జోల్ట్ నుంచి ఇప్పటికీ కోలుకోలేదని చెబుతారు. ఓవరాల్ గా ఐటమ్ నంబర్లు చేస్తూ.. నటిగా క్రేజీ స్టార్ల సినిమాల్లో అవకాశాలు అందుకుంటూ .. వాణిజ్య ప్రకటనలతో భారీ ఆదాయాన్ని ఆర్జిస్తూ ఎల్లీ నిరంతరం లింకప్ వార్తలతోనే హెడ్ లైన్స్ లోకి వచ్చింది. కానీ ఇటీవల ఎందుకనో ఎల్లీ అవ్ రామ్ పేరు అంతగా వినిపించడం లేదు.

మునుపటితో పోలిస్తే ఎల్లీకి అవకాశాలు కూడా తగ్గాయి. ఇటు సౌత్ లోను ఈ అమ్మడు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. అందుకే ఇప్పుడు యూట్యూబ్ చానెల్ డిజిటల్ మాధ్యమాల్లో ఆదాయ ఆర్జనపై దృష్టి సారించింది. తాజాగా ఇండియా విత్ ఎల్లీ పేరుతో ఎల్లీ అవ్ రామ్ చేసిన షో యూట్యూబ్ లో వైరల్ అవుతోంది. సీజన్ 2తో తిరిగి వస్తున్నందుకు చాలా ఉత్సాహంగా ఉన్నాను! ఈసారి నేను సర్ ప్రైజ్ లతో నిండిన రాష్ట్రాన్ని అన్వేషించవలసి వచ్చింది! నేను ఎక్కడ ఉన్నానో అంచనా వేయగలరా? కామెంట్స్ మెయిన్ లిఖో అంటూ ముద్దుల ఈమోజీని షేర్ చేసింది. మినిస్ట్రి ఆఫ్ కల్చర్ పేరుతో ట్యాగ్ ని యాడ్ చేసింది ఈ బ్యూటీ. ఇండియా విశేషాలను రివీల్ చేసే ట్రావెల్ వ్లాగర్ గా మారానని చెప్పకనే చెబుతోంది. తాజా వీడియోలో బుద్ధుని దేశం తాలూకా విశేషాలను వెల్లడిస్తున్నానని తెలిపింది. గౌతమబుద్ధుడు సంచరించిన చోట నేను ఉన్నాను! అది ఏ దేశం కనిపెట్టండి అంటూ ఫజిల్ వేసింది ఎల్లీ. ఈ వీడియోలో ఎల్లీ అవ్ రామ్ ఎంతో ట్రెడిషనల్ లుక్ తో కనిపించి ఆశ్చర్యపరిచింది. స్వీడిష్ బ్యూటీ అవతార్ కి యువతరం షాక్ కి గురవుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. %శూర్రీంశీ =ఘుస% - వరుణ్.. కనీసం క్లారిటీ సౌండ్ కూడా లేదా? కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇంతకుముందు సల్మాన్ భాయ్ బాడీగార్డ్ సినిమాలో కీలక పాత్రను పోషించింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ కొట్టాక వరుస ఆఫర్లు అందుకుంది. బిగ్ బి అమితాబ్ బచ్చన్ తో కలిసి గుడ్ బైలో నటించింది. కానీ ఆ సినిమా ఆశించిన విజయం సాధించలేదు.

# డిమాండ్ క్యాష్ చేసుకుంటున్న బ్యూటీ..!



కెరీర్ దాదాపు అయిపోయింది అనుకున్న వారందరికీ ఆమె మళ్లీ వరుస సినిమాలతో సత్తా చాటింది. ఇక పి.ఎస్ 1, 2 సినిమాలతో త్రిష మరోసారి తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. రెండు దశాబ్దాలుగా సౌత్ ఆడియన్స్ ని అలరిస్తూ వస్తున్న చెన్నై చిన్నది త్రిషా కృష్ణన్ మధ్యలో కొంత ఫాం కోల్పోయినట్టు కనిపించినా 96 సినిమాతో తిరిగి ఫాంలోకి వచ్చింది. కెరీర్ దాదాపు అయిపోయింది అనుకున్న వారందరికీ ఆమె మళ్లీ వరుస సినిమాలతో సత్తా చాటింది. ఇక పి.ఎస్ 1, 2 సినిమాలతో త్రిష మరోసారి తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. ఇక రీసెంట్ గా వచ్చిన దళపతి విజయ్ లియో సినిమాలో కూడా త్రిష తన లుక్స్ తో ఆకట్టుకుంది.

పాత్ర పరంగా నిడివి తక్కువగానే ఉన్నా సరే త్రిష కనిపించినంత సేపు అట్రాక్టివ్ గా అనిపించింది. వయసు పెరుగుతున్నా కొద్దీ అమ్మడిలో అందం రెట్టింపు అవుతుంది అన్నట్టుగా త్రిష గ్లామర్ రోజు రోజుకి పెరుగుతుంది. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చినా నేటి తరం యువ హీరోయిన్స్ కి ఏమాత్రం తీసిపోని విధంగా అమ్మడి లుక్స్ ఉన్నాయి. లియో హిట్ తో మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిన త్రిష వరుస అవకాశాలతో అదరగొట్టేస్తుంది.

కోలీవుడ్ లో ప్రస్తుతం కమల్ 234 సినిమాలో ఛాన్స్ అందుకున్న అమ్మడు అజిత్ కుమార్ హీరోగా వస్తున్న విడా ముయార్చి లో కూడా నటిస్తుంది. కెరీర్ సూపర్ స్ట్రాంగ్ గా కొనసాగుతున్న టైం లో డిమాండ్ ని బట్టి క్యాష్ చేసుకోవాలని అనుకుంటుంది. అందుకే నిన్న మొన్నటిదాకా 2, 3 కోట్ల దాకా రెమ్యునరేషన్ అందుకున్న త్రిష రాబోయే సినిమాలకు 10 కోట్ల దాకా రెమ్యునరేషన్ ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేస్తుందట. తనని హీరోయిన్ గా తీసుకోవాలనుకునే వారికి రెమ్యునరేషన్ తో షాక్ ఇస్తుంది అమ్మడు. తెలుగులో కూడా ఒకటి రెండు అవకాశాలు వచ్చినా ఇలా రెమ్యునరేషన్ ఎక్కువ అడగడం వల్లే ఆ అవకాశాలు చేజారాయని తెలుస్తుంది. అయితే త్రిష ప్రస్తుత లుక్స్ ఆడియన్స్ ని ఆకట్టుకుంటున్నాయి. మరి అలాంటి అందాల భామని తీసుకోవాలంటే ఆమె అడిగినంత ఇవ్వాల్సిందే. టాలీవుడ్ లో మెగాస్టార్ చిరంజీవి సినిమాలో త్రిష డిస్కషన్స్ లో ఉందని వార్తలు వచ్చాయి. మెగా 156 లో త్రిష కాదు అనుష్క ఫైనల్ అయ్యిందని తెలిసిందే. అయితే బాలకృష్ణ కె.ఎస్ బాబీ డైరెక్షన్ లో వస్తున్న సినిమాలో మాత్రం త్రిష ని సెలెక్ట్ చేసినట్టు టాక్. ఆ విషయంపై మరికొద్ది రోజుల్లో క్లారిటీ వస్తుంది.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.